Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 101 పేజీలు 8 వెల : 5 ఆదివారం 12 అక్టోబర్ 2025







## రాష్ట్రంలో అంతటా కల్తీమయం

విద్యాంధ్ర కాస్తా మద్యాంధ్రగా మార్పు

మహిళలంటే కూటమి నేతలకు గౌరవం లేదు

వైకాపా మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

## కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు

**కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్.**

అమరావతి:ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు.

కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి

వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.



# దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

## వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

చిత్తూరు: దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేడ్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు.



# నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ బజార్

**అమరావతి నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభం**

**మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు మాటామంతీ**

అమరావతి: మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటే.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శనివారం నాడు నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీల్లో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హోలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ.90వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు.




## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు




## వాట్సాప్ లేకుంటే ఏమి...?

అర్టటై ఉపయోగించండి

పిటిషనర్‌కు సుప్రీం సలహా




# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి

ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి

జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం

సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు.

## ప్రధాని మోడీతో రామ్ చరణ్ దంపతుల భేటీ



హైదరాబాద్: భారత ప్రధాని నరేంద్రమోదీని సినీ నటుడు రామ్‌చరణ్ దంపతులు కలిశారు. అనిల్ కామినేని సారథ్యంలో వరల్డ్ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో ప్రధానితో సమావేశమైన చరణ్, ఉపాసన, అనిల్ కామినేనిలు లీగ్‌కు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి జ్ఞాపికతో పాటు, ప్రత్యేకంగా తయారు చేయించిన విల్లును మోదీకి అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రామ్‌చరణ్ పంచుకుంటూ, 'పీఎం మోదీజీ మార్గ నిర్దేశకత్వర, క్రీడలపై ఆయనకున్న ఆసక్తి విలువిద్యను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఉపకరిస్తుంది. అథ్లెట్స్ అందరికీ శుభాకాంక్షలు. ఈ క్రీడలో మరింత మంది వచ్చి చేరతారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు.

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక



న్యూఢిల్లీ: దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

# వాట్సాప్ లేకుంటే ఏమి...?

న్యూఢిల్లీ: వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అర్టటై పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టటై వాడొచ్చు కదా అని సూచించింది.

తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10–12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటి? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టటై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టటైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టటై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

హైదరాబాద్: తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశు ద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

# పదేళ్లలో కాలేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది



హనుమకొండ: తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి– బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ



వరంగల్: మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో అంతటా కల్తీమయం

విశాఖపట్టణం: రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. కల్తీ ప్రభుత్వమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పిల్లలకిచ్చే తాగునీరు మొదలు భోజనం, ఆసుపత్రిలో మందులు, మద్యం సహా అంతా కూటమి పాలనలో కల్తీమయమైందని మండిపడ్డారు. నాడు వైయస్.జగన్ హయాంలో విద్యాంధ్రగా ఉన్న ఏపీ చంద్రబాబు పాలనలో మద్యాంధ్రగా మారిందని ఆక్షేపించారు. కల్తీ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్ధమైందని.. ప్రజా కోర్టులో కూటమి నేతలకు తగిన శిక్ష ఖాయమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏ కోశాన గౌరవం లేకపోగా? చంద్రబాబునాయుడికి, టిడిపి నేతలకు మహిళల మాన ప్రాణాలంటే కూడా లెక్కలేదు. తమ ముడుపులు కోసం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కల్తీమద్యం కుంభకోణమే ఇందుకు నిదర్శనం. దేశంలోనే అతిపెద్ద కల్తీమద్యం కుంభకోణం కూటమి ప్రభుత్వ హయాంలోనే పట్టుబడింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు కూడా టీడీపీ నేతలేనని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులే ఊరూరా కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారు. అలాంటి దుస్థితి రాష్ట్ర ప్రజలకు వచ్చింది. టీడీపీ నేతలు మహిళలు, ప్రజల ప్రాణాల పట్ల బందిపోట్లు, దోపిడీ దొంగల కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నారా వారి పాలన కాస్తా కల్తీ సారావారి పాలనగా మారింది. రాష్టాన్ని చీఫ్ మినిస్టర్ పరిపాలిస్తున్నట్టు కాక చీప్ లిక్కర్ మాఫియా పాలిస్తున్న చందంగా తయారైంది. ఇది మంచి ప్రభుత్వం కాదు.. రాష్టాన్ని కల్తీ మద్యంలో ముంచే ప్రభుత్వమన్న విషయం కూడా తేలిపోయింది. ప్రజలకు అందిస్తున్నది కూడా సుపరిపాలన కాదు కల్తీపాలన అన్నది కూడా ప్రజలకు అర్థమయింది. ఇది కూటమి ప్రభుత్వ పాలన కాదు, కల్తీ ప్రభుత్వ పాలన, ప్రజలకు అందుతున్నది గుడ్ గవర్నెన్స్ కాదు.. కల్తీ మద్యాన్ని అందిస్తున్న పాలన అన్న విషయం కూడా తేలిపోయింది. వైయస్ జగన్ హయాంలో రాష్టాన్ని నాణ్యమైన విద్యాంధప్రదేశ్, వైద్యాంధప్రదేశ్‌గా మార్చాలని తాపత్రయపడితే.. చంద్రబాబు నాయుడు మాత్రం నాసిరకం మధ్యాంధప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కారణం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరు పెరగ్గా.. కల్తీ మద్యం అమ్మకాల కోసం అయితే చంద్రబాబు ఏకంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

# బిసి రిజర్వేషన్లపై సుప్రీంను ఆశ్రయించండి

**ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్న కవిత**



హైదరాబాద్: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లుల చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై యోచిస్తోంది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం అత్యున్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల పక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా మొదలైనందున హైకోర్టు జోక్యం సరికాదని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించనుంది.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్

**సిఎం రేవంత్‌కు చిన్నారెడ్డి లేఖ**

హైదరాబాద్: ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రైవేటు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వడం లేదు. సుమారు 20శాతం వరకు వేతనాల్లో కోత విధించడంతో పాటు.. జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణలో కూడా అదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో చిన్నారెడ్డి వివరించారు. దంఈఓత నిరుద్యోగులకు ఊరట దక్కుతుందని అన్నారు. అలాగే అవసరమున్నచోట ప్రభుత్వమే రిక్రూట్ చేసుకోవచ్చన్నారు.

## కల్తీ మద్యానికి కర్త,కర్మ, క్రియ జగన్

అమరావతి: గత 6 సంవత్సరాలుగా రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారటానికి కర్త, కర్మ, క్రియ జగనే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహిస్తూ, కల్తీ మద్యానికి మూల విరాట్ కూడా జగనే అని అన్నారు. జగన్ దాయాదులైన వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి సౌత్ ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేస్తున్నారనేది నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్ వ్యాపార బినామీలు అవునా, కాదా? అని నిలదీశారు. దాయాదుల మద్యం వ్యాపారంలో కల్తీ జరుగుతోందని సౌత్ ఆఫ్రికా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనేది నిజం కాదా అని అన్నారు. వైసీపీ కోవర్ట్ జయచంద్రా రెడ్డి.. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి క్యాంప్‌లో తలదాచు కున్నారనేది నిజం కాదా అని మరో ప్రశ్న సంధించారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే, ఆ కేసును తప్పుదారి పట్టించింది మీరు కాదా? మీ పార్టీ నాయకుడు మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి 6 గురు చనిపోతే, అతన్ని ఎందుకు సస్పెండ్ చేయలేదు? గతంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో మీ నాయకులు కాకాణి గోవర్ధన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీ మద్యంలో భాగస్వాములైనది నిజం కాదా? వారిపై కేసులు ఉన్నది నిజం కాదా? వారిపై మీ పార్టీ తరఫున

క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీ పార్టీ కోవర్ట్ అయిన జయచంద్రా రెడ్డిపై ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి, పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. జయచంద్రా రెడ్డి ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నాడో మీకు తెలియదా, జగన్ గారు? మీరు ముఖ్యమంత్రిగా ఉండగా మీరు సరఫరా చేసిన మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు ల్యాబ్‌లు నిర్ధారించింది నిజం కాదా? బాధ్యులపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదు? నిన్న ఏలూరులో మద్యం తాగి ఒక వ్యక్తి చనిపోతే, అది కల్తీ మద్యంగా ప్రచారం చేశారు. అది కల్తీ మద్యం కాదని ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ నిర్ధారించింది. దీనిపై మీ సమాధానం ఏమిటి జగన్? కల్తీ మద్యం సరఫరాకు మూలవిరాట్ మీరే అని మేము చెబుతున్నాం. దీనిపై బహిరంగ చర్చకు మీరు సిద్ధమా?' అంటూ జగన్‌పై వర్ల రామయ్య ప్రశ్నల వర్షం కురిపించారు.

ఉత్తేజిత దినపత్రిక



# దేశ ప్రధాని సభను విజయవంతం చేయాలి.. గిత్త



**నాగలూటీ గ్రీన్ కో సోలార్ పార్కు కు కేబినెట్ ఆమోదం**

**సోలార్ పార్క్ ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు**

**ప్రధాని సభకు 50 వేల మంది ప్రజలను తరలించాలి**

**ప్రధాని పర్యటనకు 667 ప్రత్యేక వాహనాల ఏర్పాటు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**

అక్టోబర్ 11-: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొట్టమొదటిసారిగా రాయలసీమ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జరిగే జీఎస్టీ బహిరంగ సభకు నందికొట్కూర్ నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించి సభను విజయవంతం చేయవలసిందిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య కూటమి పార్టీ శ్రేణులకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం మాండ్ర స్వగృహంలో జరిగిన కూటమి పార్టీ శ్రేణుల సమావేశం మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ దేవల్ల మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నియోజవర్గంలోని మిడుతూరు మండల పరిధిలోని నాగలూటీ గ్రీన్ కో సోలార్ పార్కు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజవర్గంలోని చదువుకున్న నిరుద్యోగులకు గ్రీన్ కో సోలార్ ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయలసీమ జీవనాడి అయినా హంద్రీనీవా ద్వారా కుప్పం నియోజకవర్గానికి నీటిని తరలించి రైతులకు సాగునీరు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగం క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలపడం అభినందనీయం అన్నారు. ఈనెల 16వ తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆరు మండలాల నుండి పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసి ప్రజలను తరలించాలని ఆయన కూటమి పార్టీ నేతలకు , వివిధ శాఖల అధికారులకు పిలుపునిచ్చారు. ప్రధాని సభకు జన సమీకరణకు 667 ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు వచ్చేటటువంటి ప్రజలకు త్రాగునీరు భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించి మండల స్థాయి అధికారులు టిడిపి నాయకులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మరియు క్లస్టర్ ఇన్చార్జ్ లు కన్వీనర్లు, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి,పలుచాని మహేశ్వరరెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, లింగ స్వామి గౌడ్ , బిజెపి, జనసేన నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, నల్లమల్ల రవికుమార్ , మున్సిపల్ కమిషనర్ బేబీ, ఎంపీడీవోలు, ఏపీఎంలు ,ఏపీవోలు , పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరికలు తీర్చే స్వామి శ్రీ కోన వెంకటేశ్వరుడు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 11**



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతిగా పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని భక్తులు తెలిపారు.నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం..!

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు పంపిణీ**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్ 11 -**



: నందికొట్కూరు మండల పరిధిలోని బొల్లవరం గ్రామానికి చెందిన బోయ పక్కిరయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి పి ఎస్ కే కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి బాధిత కుటుంబానికి పిఎస్ కే కంపెనీ వారు వర్క్ మ్యాన్ కాంపోజిషన్ క్రింద 15,50,000/- రూపాయల వచ్చే విధంగా చేసి మృతుని కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ రవికుమార్, బొల్లవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షికారి పేటలో 220 లీ,, బెల్లం ఉట ధ్వంసం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 11 :**





కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పి శ్రీదేవి, కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ఆర్ హనుమంతరావు, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు కర్నూల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెండ్ పి రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం నందలి షికారి కాలనీ నందు దాడులు జరిపి 220 లీటర్లు బెల్లం పూటను, 10 లీటర్ల నాటు సారాయి నీ అచ్చటనే ధ్వంసం చేయడం జరిగింది అనంతరం నందికొట్కూరు పట్టణం నందలి బ్రాందీ షాపు లు మరియు కళ్ళు అంగళ్లు తనిఖీ చేసి, మరియు లైసెన్స్ దారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇవ్వడం అయినది

ఈ కార్యక్రమంలో కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై మారుతి ప్రసాద్,నందికొట్కూరు ఎస్సై ఎస్ ఎం డి జఫరుల్లా, సిబ్బంది కృప వర కుమారి, కె పద్మనాభం,రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ డి మధుసూదన్, ప్రసాద్, శ్వేతా రాణి, రమీజా బి,అల్లా స్వామి, జయచంద్రుడు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలి...!



**ఆంధ్ర ,తెలంగాణ 8 జిల్లాలలో బీసీలుగా వాల్మీకులు**

**వాల్మీకుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం**

**ఎస్టీ అంశాన్ని వాల్మీకి ప్రజాప్రతినిధులు పీఎం దృష్టికి తీసుకెళ్లాలి**

**హాజరైన మహర్షి వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు**

**మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు**

**ఎం వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బోయపులి కొండన్న**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్ 11**

: వాల్మీకి బోయ తెగకు సంబంధించి ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశంపై గత 60 సంవత్సరాలుగా కొనసాగుతున్న పోరాటాలకు త్యాగాలకు న్యాయం జరగాలనే దృష్టితో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మహర్షి వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు , మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు , ఎన్ వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బోయపులి కొండన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ నందు వివాహ వేదికకు హాజరైన వాల్మీకి సంఘాల నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా వాల్మీకి ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందర సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు ప్రజావేదికగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో చేర్చి వారికి న్యాయం చేస్తామని వారి బాధల నాకు తెలుసునని స్వయంగా ప్రధాన మంత్రి హామీ ఇచ్చారన్నారు. దాదాపుగా ఆరు సంవత్సరాలు కాలం పూర్తయిన వాల్మీకి బోయ గిరిజన అంశం పట్ల ఎన్డీఏ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోక పోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఈనెల 16న ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి కి వాల్మీకి సంఘాల ఐక్య వేదిక ద్వారా ఒకటే డిమాండ్ చేస్తున్నామని 60 సంవత్సరాల వాల్మీకి బోయల ఆత్మ ఘోషను పరిశీలించి ప్రాంతీయ వ్యత్యాసం తొలగించి వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే కాలంలో అన్ని వాల్మీకి సంఘాలను ఏకతాటిపై తీసుకొచ్చి ఎన్డీఏ ప్రభుత్వం పైన ఉద్యమ నిర్మాణం చేస్తామని నందికొట్కూరు వేదికగా హెచ్చరికగా జారీ చేస్తున్నామన్నారు. అంతేగాక 2017లో చంద్రబాబు సత్యపాల్ కమిషన్ వేశారని ఆ రిపోర్టును ఆధారంగా తీసుకొని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది అన్నారు.2017 నుంచి దాదాపు 8 సంవత్సరాల కాలం గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం వాల్మీకి బోయ గిరిజన రిజర్వేషన్ అశంలో ఎటువంటి చర్య తీసుకోకపోవడం శోచనీయమన్నారు. దక్షిణ భారతదేశంలో వాల్మీకులందరూ పక్క రాష్ట్రంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ ,మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో వాల్మీకులు గిరిజనులుగా గుర్తించబడి ఉన్నారని కేవలం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోని ఎనిమిది జిల్లాలలో బీసీ జాబితాలో ఉండడం అత్యంత దౌర్భాగ్యకరమని ఇది రాజ్యాంగ ఉల్లంఘన అన్నారు. వాల్మీకి బోయ గిరిజన రిజర్వేషన్ పట్ల త్వరత గతిన ఒక నిర్ణయం తీసుకొని వాల్మీకి బోయలకు రేపు రాబోయే నంద్యాల సభలో సాక్షాత్తు మోడీ ఒక ప్రకటన చేస్తానని ఆశిస్తున్నాం లేని పక్షంలో వాల్మీకి బోయలందరూ వాల్మీకి ఐక్య సంఘాల ఆధ్వర్యంలో

ఉమ్మడిగా కార్యచరణ రూపొందించి రాబోయే కాలంలో ప్రభుత్వం పైన తిరుగుబాటు చేస్తామని హెచ్చరిక జారీ చేశామన్నారు. వాల్మీకి ప్రజాప్రతినిధులు ప్రధానమంత్రిని కలిసి వాల్మీకుల చిరకాల డిమాండ్ అయిన ఎస్టీ పునరుద్ధరణ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి పునరుద్ధరణ అంశాన్ని ఒప్పించాలని ప్రజాప్రతినిధులను వాల్మీకి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ జె. వెంకటరాముడు, న్యాయవాదులు ఉపేంద్ర నాయుడు వాల్మీకి నాయకులు లింగాపురం రమణ , తూడిచెర్ల రాముడు ,సురేష్ నాయుడు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుజ్జుల గౌరీశ్వర నాయుడు వివాహ వేడుకల్లో: ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 11:**

నందికొట్కూరు పట్టణంలోని ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ నందు బీసీ సంఘ నాయకుడు మరియు శ్రీ లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ మరియు అజ్మీర ట్రేడర్స్, లక్ష్మీ ఫ్యాషన్ అధినేత గుజ్జుల గౌరీశ్వర నాయుడి కుమారుని వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బ్రిటానియా ఇండస్ట్రీస్ సీఈఓ రాజీనామా



ప్రముఖ బేకరీ ఫుడ్ కంపెనీ బ్రిటానియా ఇండస్ట్రీస్ సీఈఓ రజనీత్ సింగ్ కోహ్లీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని కంపెనీ గురువారం తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీకి వెలుపల ఇతరత్రా వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కోహ్లీ రాజీనామా చేశారని వెల్లడించింది. మార్చి 14 తర్వాత ఆయన కంపెనీని వీడనున్నారని పేర్కొంది. 2022 సెప్టెంబర్‌లో నుంచి సంస్థ సీఈఓగా కోహ్లీ బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బ్రిటానియా షేర్ విలువ 0.66 శాతం నష్టంతో రూ.4,690.85 వద్ద ట్రేడవుతోంది.



# టాటా, మహీంద్రాతో పోటీ.. మస్క్‌కు ఈజీ కాదు

## సజ్జన్ జిందాల్



ముంబయి: అపరకుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా భారత్ ఎంట్రీ దాదాపు ఖరారైంది. షోరూం ప్రారంభించేందుకు ముంబయి బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని ఆ కంపెనీ అద్దెకు తీసుకుంది. ఇందుకోసం నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనుందని తెలిసింది. మరోవైపు ఉద్యోగ నియామక ప్రక్రియ సైతం చేపడుతోంది. ఈ నేపథ్యంలో టెస్లా రాకతో దేశీయ కార్ల తయారీ కంపెనీలపై ప్రభావం అనే అంశం చర్చకు వస్తోంది. దీనిపై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ ఈ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రాతో పోటీ పడడం టెస్లాకు అంత సులువు కాదని పేర్కొన్నారు.

ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఆంత్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సజ్జన్ జిందాల్ మాట్లాడారు. ఈ సంద్భంగా మస్క్ టెస్లా ప్రస్తావన రాగా.. దీనిపై ఆయన మాట్లాడారు. “ఎలాన్ మస్క్ సూపర్ స్మార్ట్. చాలా తెలివైనవాడు. అంతరిక్ష యాత్రల వరకు తాను తలచుకుంటే ఏదైనా చేయగలడు. కానీ భారత్‌లో విజయం సాధించడం అంత సులువు కాదు. భారతీయులు ఉన్నారిక్కడ. ఇక్కడ టాటా మోటార్స్‌తో, మహీంద్రాతో పోటీ పడడం అంత సులువు కాదు. మస్క్ భారత్‌లో విజయవంతం కాలేడు” అని జిందాల్ వ్యాఖ్యానించారు. చైనాకు చెందిన సియాక్ మోటార్స్‌తో కలిసి జిందాల్ సంస్థ.. ఎంజీ మోటార్ బ్రాండ్‌పై వాహనాలు తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. త్వరలో సొంతంగా ఈవీ బ్రాండ్‌ను తీసుకొచ్చే యత్నాల్లో ఉంది. ఇకపై పూర్తి స్థాయిలో ఆటోమొబైల్ బిజినెస్‌పై దృష్టి కేంద్రీకరించాలని తాను అనుకుంటున్నట్లు జిందాల్ ఈ సందర్భంగా తెలిపారు.

దేశీయంగా ప్రస్తుతం విద్యుత్ వాహన విభాగంలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా దూసుకెళ్తున్నాయి. తక్కువ ధరలో విద్యుత్ మోడళ్లను లాంచ్ చేస్తున్నాయి. ఒకవేళ టెస్లా వచ్చినా తాము ఆ కంపెనీతో పోటీ పడగలమని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా విశ్వాసం వ్యక్తంచేశారు. 1991 నాటి ఆర్థిక సంస్కరణల తర్వాత ఫోర్డ్, హ్యుందాయ్ భారత్‌లోకి ప్రవేశించినప్పుడూ ఇదే తరహా పోటీ ఎదురైందని, వాటన్నింటినీ తట్టుకుని నిలబడ్డామని గుర్తుచేశారు. మరోవైపు దేశీయంగా దిగుమతి చేసుకునే కార్లపై 100 శాతం సుంకం వర్తిస్తోంది. దీన్ని తగ్గించే అంశంపై చర్చలు కొనసాగుతున్నాయి. పూర్తిగా సుంకాలు తొలగిస్తారన్న వార్తలూ వినవస్తున్నాయి. అదే జరిగితే తక్కువ ధరలో విద్యుత్ కార్లను టెస్లా తీసుకొచ్చేందుకు వీలు పడుతుంది. అయినప్పటికీ భారత్ మార్కెట్‌పై టెస్లా ఏ మేర ప్రభావం చూపుతుందో చూడాలి.



# రెండో రోజూ లాభాల్లో సూచీలు.. 22,500 ఎగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఉదయం కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత స్థిరంగా లాభాలు కొనసాగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ఇంధన, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా వరకు స్టాక్స్ ధరలు దిగొచ్చిన వేళ మదుపర్లు కొనుగోళ్లకు దిగడం ప్రధాన కారణం. సెన్సెక్స్ 600 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ సైతం 22,500 మార్కు దాటింది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు సైతం రాణించాయి.

సెన్సెక్స్ ఉదయం 74,308.30 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,730.23) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. 73,415.68 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. మళ్లీ అంతే వేగంగా పుంజుకొంది. ఇంట్రాడేలో 74,390.80 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 609.86 పాయింట్ల లాభంతో 74,340.09 వద్ద ముగిసింది. నిఫ్టీ 207.40 పాయింట్ల లాభంతో 22,544.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 6 పైసలు మేర బలహీనపడి 87.12 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ, రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69.51 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2901 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# ముంబైలో టెస్లా తొలి షోరూమ్ అద్దె నెలకు రూ.35 లక్షలు ?

లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. తన తొలి షోరూమ్‌ను దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు బుధవారం వెల్లడించాయి.

సీఆర్ఈ మ్యాట్రిక్స్ వివరాల ప్రకారం.. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారు. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్

అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసింది.

ఎలన్ మస్క్ సారధ్యంలోని టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ ప్రస్తావించినట్లు సమాచారం. మోదీతో భేటీ అయిన రోజుల వ్యవధిలోనే టెస్లా ఈ చర్యలు చేపట్టడం విశేషం. ఇక భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలను సంస్థ ఎంపిక చేసింది. ఇటీవలే నియామకాల ప్రక్రియ కూడా చేపట్టింది . కస్టమర్ రిలేటెడ్, బ్యాక్‌ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ ప్రకటన ఇటీవలే చేసింది. ఇందులో సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. మిగిలిన పోస్టులకు ఉద్యోగులను కేవలం ముంబై కేంద్రంగా తీసుకోనున్నట్లు ప్రకటనలో పేర్కొంది.

# బ్యాంకింగ్ వ్యవస్థలోకి 2 లక్షల కోట్లు




ముంబై, మార్చి 5: నిధులు లేక సతమతమవుతున్న బ్యాంక్‌లకు శుభవార్తను అందించింది రిజర్వుబ్యాంక్. బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులు చొప్పించడానికి సిద్ధమవుతున్నది. బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా సెక్యూరిటీల కొనుగోలు, డాలర్–రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల వ్యవధిలో రూ.1.9 లక్షల కోట్ల నిధులను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 28న 10 బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్–రూపాయి వేలాన్ని నిర్వహించిన సెంట్రల్ బ్యాంక్..లిక్విడిటీని మరింత పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఒపెన్ మార్కెట్ ద్వారా రూ.1 లక్షల కోట్లుకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయబోతున్నది. వీటిలో రూ.50 వేల కోట్ల చొప్పున ఈ నెల 12, 18న రెండు విడుతలుగా కొనుగోలు చేస్తున్నది.

# సుంకాల్లేకుండానే భారత్‌లోకి టెస్లా

## అమెరికాతో ట్రేడ్ డీల్‌లో ఏర్పాట్లు..!

ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా భారత్‌లో అడుగుపెట్టే వేళ.. ఆటో మొబైల్స్‌పై కీలక నిర్ణయాలు వెలువడవచ్చు. తాజాగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో ఆచితూచి స్పందిస్తోంది.

త్వరలో భారత్–అమెరికా అధికారుల మధ్య వాణిజ్య ఒప్పందంపై కీలక చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆటో టారిఫ్‌లు కీలక అంశంగా మారనున్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. వీటితో టెస్లా భారత మార్కెట్లోకి వచ్చేందుకు మార్గం సుగమం కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110శాతం సుంకాలు విధిస్తోంది.

ఈ విషయంపై ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు భారత్‌పై బహిరంగానే విమర్శలు చేశాడు. ప్రపంచంలోనే కార్లపై అత్యధిక సుంకాలు విధించే దేశంగా అభివర్ణించాడు. తాజాగా ఆయన అమెరికాలోని డోజ్ విభాగానికి సారథ్యం వహిస్తున్న నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు నెరుపుతున్నాడు. ఇక ట్రంప్ కూడా భారత్‌ను ఆటో టారిఫ్‌లపై తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇటీవల ఆ దేశ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచరించారు. ఈనేపథ్యంలో అమెరికా వర్గాలు భారత్‌లో చాలా రంగాల్లో సుంకాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆటో మొబైల్ రంగంపై జీరో టారిఫ్ అమలవుతుందని భావిస్తున్నారు. అమెరికా సుంకాల వడ్డనపై భారత్ జాగ్రత్తగా స్పందిస్తోంది. స్థానిక పరిశ్రమలతో మాట్లాడి దీనిపై ఓ విధానం తయారుచేయాలని భావిస్తోంది. ఇటీవల ట్రంప్–మోదీ భేటీ సందర్భంగా కూడా టారిఫ్‌ల అంశం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వంటివి చర్చకు వచ్చాయి. దీంతోపాటు ఇరుదేశాల మధ్య వ్యాపారాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఇక ప్రస్తుతం వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వారం పాటు అమెరికాలో పర్యటించనున్నారు. దీనిలో భాగంగా ఆయన అమెరికా వాణిజ్య మంత్రి హువార్డ్ లుట్నిక్‌తో భేటీ అయ్యారు. వాణిజ్య ప్రతినిధి గ్రీర్‌తో సమావేశం కానున్నారు.

ప్రస్తుతం భారత్‌లో ఏటా 40 లక్షల కార్లు విక్రయిస్తున్నారు. దేశీయ సంస్థలకు ప్రపంచంలోనే అత్యంత రక్షణ కల్పించే మార్కెట్‌గా ఇది నిలిచింది. ఇక భారత్ ఇటీవల 30 వస్తువులపై సుంకాలను తగ్గించింది. వీటిల్లో అత్యున్నతశ్రేణి మోటార్ సైకిళ్లు వంటివి కూడా ఉన్నాయి.



# శాంతికాముకులు ట్రంప్ లాగా ఉండరు !



ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్ధాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పిటకీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్ధాలే కాదు..ఆర్థిక యుద్ధాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్ధాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడినని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాలస్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం.

అదేవిధంగా అఫ్ఘానిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచానికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట ప్పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేడు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.

అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశమని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానిం చారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా,
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఈ మేరకు సౌదీ, యుఎఇ విదేశాంగ శాఖలు ప్రకటనలు జారీ చేశాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ, గాజా ప్రజానీకా నికి మూడు మాసాలకు సరిపడా ఆహార నిల్వలు తమ వద్ద వున్నాయని తెలిపింది. బందీల విడుదల, గాజా ప్రజలకు మానవతా సాయం పెంపు వంటి చర్యలు ఊరట కలిగిస్తాయని, దీర్ఘకాలిక శాంతికి దోహదపడ తాయని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం నెతన్యాహూ బలమైన నాయకత్వానికి అద్దం పట్టిందని కొనియాడారు. తన రాజకీయ అవసరాల కోసం, పదవిని కాపాడుకోవడం కోసం చిన్నారులు, మహిళలుసహా 70 వేల మందికిపైగా పాలస్తీనియన్లను బలిగొన్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును ప్రధాని మోడీ ప్రశంసించడం గమనార్హం.ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. గాజాలో కాల్పుల విరమణ జరపాలని, తన వద్ద బందీలుగా ఉన్న వారిని హమాస్ తక్షణమే విడుదల చేయాలని, నిరాటంకంగా మానవతా సాయాన్ని అందిం చాలని కోరుతూ ఈ ఏడాది ప్రారంభంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితిలో మూడో వంతు సభ్యులు సమర్ధించగా, భారత్ గైర్హాజరైంది.

ప్రత్యక్ష చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని అభిప్రాయపడింది. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలు కూడా విడుదలవుతారు. ఇజ్రాయిల్ విడుదల చేయాల్సిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసింది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుందన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్యం÷-ర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు.



# గాజా శాంతి ప్రణాళికకు ఓకే

### ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్

### ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం



న్యూఢిల్లీ: గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని
ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్- హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం- హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు.

# పాక్‌కు కొత్తగా ఆయుధ సరఫరా ఏదీ లేదు

### పాత ఒప్పందాల్లో ఏవైనా ఉంటే అందిస్తున్నాం అగ్రరాజ్యం అమెరికా స్పష్టీకరణ

న్యూఢిల్లీ: పాక్‌కు కొత్తగా ఎలాంటి ఆయుధాలను సరఫరా చేయడం లేదని అమెరికా తెలిపింది. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో మిగిలినవి ఏవైనా ఉంటే సరపరా చేస్తున్నామని పేర్కొంది.

గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల విషయంలో పాకిస్థాన్‌కు ఆయుధశక్తిని కొత్త పెంచింది లేదని అమెరికా స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులను పాక్‌కు ఇచ్చేందుకు అగ్రదేశం ఆమోదం తెలిపిందంటూ మీడియాలో వెలువడిన కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. వాటిపై భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అవన్నీ తప్పు అని తేల్చింది. గతంలో చేసుకొన్న ఒప్పందంలో ప్రస్తావించిన ఇప్పటికే ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగానే డెలివరీలు ఉంటాయని.. తాజాగా ఇచ్చే ఆయుధాల్లో కొత్తగా సామర్థ్యం పెంచినవి లేవని స్పష్టం చేసింది.

అమెరికా-పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల ఆయుధశక్తిని పెంచి పాక్‌కు అందించేలా అమెరికా రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసినట్లు మీడియా కథనాలు వచ్చాయి. పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలను అగ్రరాజ్యం ఆధునీకీకరించే అవకాశం ఉందన్న ఊహాగానాలకు ఇది తావిచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి స్పందన వచ్చింది.

## గవాయ్‌పై దాడికి ముందే దళిత ఐపిఎస్ ఆత్మహత్య

### ఇలాంటి పరిస్థితులు ఎక్కడివంటూ..ఎక్స్‌లో కేజ్రీవాల్ ప్రశ్న

న్యూఢిల్లీ: సిజెఐ గవారుపై జరిగిన దాడి మరువకముందే తాజాగా హర్యానా సీనియర్ దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పురాన్ ఆత్మహత్యపై ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆవేదన చెందారు. కుల వేధింపుల వల్లే ఐపిఎస్ అధికారిని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించాయని కేజ్రీవాల్ ఆరోపించారు. దోషులకు వీలైనంత త్వరగా కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టులో చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవారుపై చెప్పు విసరబోయిన ఘటనను కేజ్రీవాల్ తీవ్రంగా ఖండించారు. గవారుపై దాడికి సంబంధించిన ఘటనపై సోషల్‌మీడియాలో దళితుల్ని, భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానిస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు ఈరోజు భారతదేశాన్ని ఎక్కడికి తీసుకువచ్చారనొ ఎక్స్ పోస్టులో కేజ్రీవాల్ ప్రశ్నించారు.

## కఫ్ సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్

### విచారణ కోరుతూ వేసిన పిల్ కొట్టివేత

న్యూఢిల్లీ: దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది. ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, విమర్శలకు దిగుతున్నాయని, వాటి దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకుండానే సమయం వృథా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు. ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని న్యాయవాది పిటిషన్‌లో కోరారు. పరిశ్రమల్లో వినియోగించే విషపూరిత రసాయనమైన డైఇథిలిన్ ÷-లగ్లైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష మరియు పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని, ఔషదాల తయారీకి తగిన సూచనలు జారీ చేయాలని పిటిషన్ కోరింది. కోల్డ్రిఫ్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి పంపిణీ, విక్రయాలను నిలిపివేయాలని కోరింది. మధ్యప్రదేశ్‌లో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ సిరప్‌ను సూచించిన ప్రభుత్వ వైద్యుడిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై మరియు తమిళనాడుకి చెందిన సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు.

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

### 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా

హైదరాబాద్: హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

### బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని

హైదరాబాద్:బీసీ రిజర్వేషన్ల అంశంలో అసల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# పారిశ్రామికం వెలవెల!



రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది.

రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఏపీలో భారీగా పారిశ్రామికవాడల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు హైడ్రా వంటి కొత్తకొత్త వ్యవస్థలతో ప్రభుత్వమే ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేయడంతో రాష్ట్ర భవిష్యత్తుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఏర్పడాలి. ఆ తరువాత శాంతిభద్రతలు అదుపులో ఉండడం, సహృద్భావ వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలు ప్రభావితం చేస్తాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి.

పదేళ్లపాటు సజావుగా సాగిన పారిశ్రామిక రంగంలో ఓ విధమైన స్తబ్ధత నెలకొన్నది. ప్రభుత్వంలోని ప్రముఖుల ప్రతీకార రాజకీయాలకు పాల్పడటంతో అశాంతి నెలకొన్నది. విపక్ష నేతలే లక్ష్యంగా రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి విచారణలు, దర్యాప్తులు చేపట్టడంతో అలజడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు అక్రమ నిర్మాణాల పేరుతో చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పేదల గుడిసెలతోపాటు భారీ భవంతులను కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో కొత్తగా ఇళు ,, ప్లాట్లు కొనుగోలు చేసేవారు వెనక్కితగ్గుతుండగా, అన్నీ సవ్యంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన యజమానులు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాలకు ఎంతో ప్రధానమైన సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అప్పటి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ప్రముఖ కంపెనీ కేన్స్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక అది గుజరాత్‌కు మకాం మార్చడం గమనార్హం. ముఖ్యంగా గుజరాత్‌లో ఇప్పటికే పలు సెమీకండక్టర్ల కంపెనీలు కొలువుదీరి అక్కడి ఎకోసిస్టం అభివృద్ధి కావడం, మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడంతో సెమీకండక్టర్ కంపెనీలు గుజరాత్‌కు క్యూ కడుతున్నాయి.

ఎగరేసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్

ఇదిలావుంటే, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఇటీవల పరిశ్రమల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో 100 పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒక్కో ఇండస్ట్రియల్ పార్క్ 100 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని అధికారులకు స్పష్టంచేశారు. అంతేకాకుండా కొత్త ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలైన్ల అభివృద్ధి, ఇతర నగరాలతో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు స్పష్టమైన కార్యప్రణాళికలు ప్రకటించారు. ముఖ్యంగా గతంలో ఏర్పాటుచేసిన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు భూములను సరసమైన ధరలకు సమకూర్చడంతోపాటు అనేక విధాలుగా పన్నురాయితీలను ప్రకటించింది. దీంతో తెలంగాణకు వచ్చే పెట్టుబడులకు ఏపీకి తరలిపోతున్నాయి. ఏపీలో సుస్థిర ప్రభుత్వం, కేంద్రం సహకారం పుష్కలంగా ఉండటం, శాంతిభద్రతల సమస్య లేకపోవడంతో పెట్టుబడిదారులు అక్కడివైపు చూస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా లేదని, కక్షపూరిత రాజకీయాలతో తమకు నష్టం జరుగుతున్నదని పెట్టుబడిదారులు భయపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ఒప్పందాల పేరుతో హడావుడి చేస్తున్నప్పటికీ వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదని, దీన్నిబట్టి రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు.

కక్షపూరిత చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెట్టుబడి పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. మన పెట్టుబడి సురక్షితమేనా? ఇక్కడ పెట్టుబడి వల్ల మనకు లాభాలొస్తాయా? అనే విషయాలు వారు ఆలోచిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు మాత్రమే చేపట్టాలి.

# ఏఐజీ హాస్పిటల్స్ 800 కోట్ల పెట్టుబడి



ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టాన్ని కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆంకాలజీ సెంటర్లలో ఇది మూడోది కావడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇది తొలుతది. క్యాన్సర్ అడ్వాన్స్ థెరపీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఐజీ..ఐబీఏ నుండి అధునాతన ప్రొటాన్ బీమ్ థెరపీలో క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇందుకోసం బెల్జియం కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న ఐబీఏతో జట్టుకట్టింది. ప్రొటాన్ బీమ్ థెరపీ అనేది రేడియోషన్ థెరపీలో అత్యంత ఖచ్చితమైన సమాచారం ఇవ్వనున్నది. ఇది అసాధారణమైన ఖచ్చితత్వంతో కణితులను లక్ష్యంగా చేసుకొని వైద్య సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ కాంయపస్‌లోనే నెలకొల్పుతున్న ఈ సెంటర్ 300 పడకల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆంకాలజీ సెంటర్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది. ఏఐజీ హాస్పిటల్స్‌లో మేము చేసే ప్రతి పనిలోనూ రోగులను కేంద్ర బిందువుగా ఉంచడమే మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శణం. ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టమ్, ఐబీఏతో వ్యూహాత్మక భాగస్వామ్యంతో అత్యాధునిక సంరక్షనను అందించే మా లక్ష్యంలో ఒక పరివర్తనాత్మక ముందడుగును సూచిస్తాయి. ఇందుకోసం గచ్చిబౌలీ క్యాంపస్‌లో క్యాన్సర్ రోగులకోసం ప్రత్యేకంగా 300 పడకలతో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నాం.

# డీ-మార్ట్ లాభం 723 కోట్లు




డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.723. 54 కోట్ల కన్సాలి డేటెడ్ నికర లాభాన్ని గడిం చింది. డీ-మార్ట్ లాభం 723 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 11: డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్ లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.723.54 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.690.41 కోట్ల కంటే ఇది 4.8 శాతం అధికమని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 17.68 శాతం ఎగబాకి రూ.15,972.55 కోట్లకు చేరుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.13,572.47 కోట్లుగా ఉన్నది. నిర్వహణ ఖర్చులు 18.52 శాతం ఎగబాకి రూ.15,001.64 కోట్లకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ నెవెల్లీ నోరోన్హా మాట్లాడుతూ..పలు ఎఫ్ఎంసీజీ విభాగ ఉత్పత్తులను తగ్గించడం. మెట్రో నగరాల్లో స్టోర్లు అధికమవడం వల్లనే ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపుతున్నదన్నారు. గత త్రైమాసికంలో ఆన్‌లైన్‌లో ఆర్డర్లు 21 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది.

# దూసుకుపోతున్న ఎల్ఐసీ




ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది.

ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది. 2024 సంవత్సరంలో నూతన బిజినెస్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 14.64 శాతం వృద్ధిని సాధించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ విషయాన్ని వెల్లడించింది. బీమా రంగ ఇండస్ట్రీ 14.41 శాతం వృద్ధిని సాధించగా, ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు 14.55 శాతం వృద్ధి కనబరిచాయి. గడిచిన 12 నెలల్లో ఎల్ఐసీ రూ.2,33, 073.36 కోట్ల ప్రీమియం వసూళ్లు జరపగా, క్రితం ఏడాదిలో రూ.2,03,303 కోట్లుగా ఉన్నాయి. మొత్తంమీద లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ రూ.4,02,773.18 కోట్ల మేర ప్రీమియం కలెక్షన్లు జరిపాయి. దీంట్లో ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు రూ.1,69,699.83 కోట్ల మేర ప్రీమియం వసూళ్లు చేశాయి. 2023లో వసూలు చేసిన రూ.1,48,323.21 కోట్లతో పోలిస్తే 14.41 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో ఇండివిజ్యువల్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 4.92 శాతం వృద్ధిని సాధించింది. రూ.58, 486.69 కోట్ల నుంచి రూ.61,365.75 కోట్లకు పెరిగాయి. గడిచిన సంవత్సరంలో ఎల్ఐసీ 1.96 కోట్ల పాలసీలు, స్కీంలను జారీ చేసింది. అంతక్రితం ఏడాది విక్రయించిన 2.01 కోట్ల పాలసీలతో పోలిస్తే 2.72 శాతం తగ్గాయి.

# భారత్‌లో చొరబాటుకు బంగ్లా స్మగ్లర్ల యత్నం



బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాద ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాద ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. కొందరు అప్పటికే కంచెను దాటుకుని భారత భూభాగంలోకి వచ్చినట్టు గమనించారు. సైనికుల కళ్లు గప్పేందుకు చొరబాటుదారులు ఎక్కువ కాంతి గల ఫ్లాష్‌లైట్‌ను ఉపయోగించారు. చొరబాటుదారులను చెదరగొట్టేందుకు సైనికులు గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపారు.

# హిందువులపై దాడులు రాజకీయపరమైనవే!




నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. తమపై గత ఏడాదిలో 2,010 మతపరమైన దాడులు జరిగాయని బంగ్లాదేశ్‌లోని హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ ఇటీవల ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదుల కోసం పోలీసులు వాట్సాప్ నంబరును అందుబాటులోకి తెచ్చారని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది.

# ఈ ఏడాది భారత ఆర్థిక స్థితి కొద్దిగా బలహీనం

ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక పరిస్థితి నిలకడగా పెరగనున్నప్పటికీ భారతదేశ ఆర్థిక స్థితి మాత్రం స్వల్పంగా బలహీనపడే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అభిప్రాయపడ్డారు. ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచంలో ఈ ఏడాది అనిశ్చితి ఏర్పడే అవకాశం చాలా ఉన్నట్టు ఆమె చెప్పారు. ప్రపంచ ఎకానమీ నిలకడగా పెరుగుదల ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అంచనా ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక పరిస్థితి నిలకడగా పెరగనున్నప్పటికీ భారతదేశ ఆర్థిక స్థితి మాత్రం స్వల్పంగా బలహీనపడే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అభిప్రాయపడ్డారు. ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచంలో ఈ ఏడాది అనిశ్చితి ఏర్పడే అవకాశం చాలా ఉన్నట్టు ఆమె చెప్పారు. శుక్రవారం జరిగిన వార్షిక మీడియా రౌండ్ టేబుల్ సమావేశంలో నిలకడగా ఉండవచ్చని,మార్పులు ఉండే అవకాశం ఉందని తెలిపారు. 2025లో భారతదేశ ఆర్థిక పరిస్థితి కొద్దిగా బలహీనంగా ఉండే అవకాశం ఉందని ఆమె అంచనా వేశారు. అయితే దీనిపై ఆమె వివరణ ఇవ్వలేదు. గతంలో తాము ఊహించినదాని కన్నా అమెరికా మెరుగ్గా ఉందని, యూరోపియన్ యూనియన్ స్తంభించి పోయిందని, భారత్ కొద్దిగా బలహీనంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

# పాక్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటున్న బంగ్లా..



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. ఆ దేశం వీడి భారత దేశంలో తలదాచుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమెను అప్పగించాలంటూ బంగ్లా సర్కారు భారత్‌ను కోరుతుండగా.. ఇండియా స్పందించట్లేదు. ఈక్రమంలనే బంగ్లాదేశ్.. భారత దేశ శత్రు దేశమైన పాకిస్థాన్‌తో తన స్నేహాన్ని బలపరుచుకుంటుంది. తాజాగా పాకిస్థానీలకు వీసా ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నట్లు ప్రకటించి అందరికీ షాకిచ్చింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఒకప్పుడు పాకిస్థాన్ చెర నుంచి విడిపోవడానికి యుద్ధమే చేసిన బంగ్లాదేశ్.. ఇప్పుడు అదే పాకిస్థాన్ స్నేహం కోసం ఉవ్విళ్లూరుతోంది. హసీనా ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ యూనస్.. భారత వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఇరు దేశాల సంబంధాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నారు. మరోవైపు పాకిస్థాన్ అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నారు. పాకిస్థాన్ దోస్తీ కోసం ఎంత చేయాలో, ఏమేం చేయాలో అంతా చేస్తున్నారు.

తాజాగా ఆ దేశంతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు వీసా ప్రక్రియను యూనస్ సర్కారు మరింత సులభతరం చేశారు. పాకిస్థాన్ రాయబారులు, ఉన్నతాధికారులకు వీసాలు జారీ చేసే సమయంలో ఢాకా నుంచి ప్రత్యేక క్లియరెన్స్ అవసరం ఉండేది. ఇప్పుడు ఆ క్లియరెన్స్‌లు ఏవీ అవసరం లేకుండా నేరుగా వీసాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్థాన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషనర్ ఇక్బాల్ హుస్సేన్.. లాహోర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వర్గాలకు వెల్లడించారు.

పాకిస్థాన్‌తో సత్సంబంధాల కోసం యూనస్ సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు ఇక్బాల్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని, పెట్టుబడులను మరింతగా పెంచేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు. 180 మిలియన్ల జనాభా ఉన్న బంగ్లాదేశ్.. పాకిస్థాన్‌కు ముఖ్యమైన వాణిజ్య మార్కెట్‌గా మారుతుందని ఇక్బాల్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇరు దేశాలు లబ్ధి పొందవచ్చని సూచించారు.

దక్షిణాసియాలో ప్రాంతీయ సహకారం పెంపొందించేందుకు ఈ తరహా చర్యలు అవసరమని చెప్పారు. ప్రాంతీయ వాణిజ్యం, సహకారాన్ని పెంపొందించడానికి దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం-సార్క్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్ ప్రాధాన్యతలు మారిపోయాయి. విదేశాంగ విధానంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంతకాలం భారత్‌తో స్నేహపూర్వక వైఖరితో ఉండే బంగ్లాదేశ్, ఇప్పుడు శత్రువుగా భావిస్తూ పాకిస్థాన్ పంచన చేరుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాలల మధ్య వాణిజ్య సంబంధాలను క్రమంగా పెంచుకుంటున్నాయి. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గత నెల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గో షిప్, సరకు రవాణా నౌకలు చేరుకున్నాయి. షేక్ హసీనా సర్కారు ఉన్న సమయంలో పాక్ నుంచి వచ్చే కార్గో షిప్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్న నిబంధన ఉండేది. కానీ ఇప్పుడు ఆ నిబంధనను తొలగించింది యూనస్ సర్కారు. దీని వల్ల కార్గో తరలింపు సులభమైంది. అయితే సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయుధాలు అందొచ్చని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# హిందువులపై దాడులు రాజకీయపరమైనవే..

బంగ్లాదేశ్‌లో చాలా కాలంగా మైనార్టీలు, హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులపై పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. అయితే ఈ దాడులన్నీ మతపరమైన దాడులు కావని రాజకీయ పరమైనవే అని.. తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కొన్ని కేసులు మాత్రమే మతపరవమైనవి అని అంగీకరించింది. 2024 నుంచి ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయో కూడా వెల్లడించింది. అలాగే అందులో ఎన్ని మతపరమైన కేసులు ఉన్నాయి, మరెన్ని రాజకీయ పరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల కారణంగా.. 2024 ఆగస్టు నెలలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి భారత దేశానికి వలస వచ్చారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఆశ్రయం పొందుతుండగా.. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాది. నేతగా ప్రస్తుతం అధికారాలు చేపట్టారు. ఇక అప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. మైనార్టీ వర్గాలపై ముఖ్యంగా హిందువు లపై జరుగుతున్న ఈ దాడులు మతపరమైనవి కావని.. ఇందులో ఎక్కువ కేసులు రాజకీయ పరమైనవేనని తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 11వ తేదీ అంటే శనివారం రోజు విడుదల చేసిన ఈ ప్రకటనలో.. బంగ్లాదేశ్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, అందులో ఎన్ని మతపం మైన, రాజకీయపరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ముఖ్యంగా 2024 ఆగస్టు నెలల నుంచి మొత్తం 115 కేసులు నమోదు కాగా.. 100 మందిని అరెస్ట్ చేసినట్లు బంగ్లా సర్కారు వెల్లడించింది.ముస్లిం ఆధిపత్య దేశంలో... హిందూ, బుద్ధ, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్‌పై మొత్తం 1769 మతపరమైన దాడులు జరిగినట్లు వివరించింది. ఇందులో దాడులు, విధ్వంసం, దోపిడీ కేసులు ఉన్నాయని స్పష్టం చేసింది. వీటన్నిటిపై పోలీసులు కేసులు నమోదు చేయగా.. 1234 కేసులు రాజకీయ పరమైనవి అని తెలిపారు.

# బద్దలైన మరో అగ్నిపర్వతం

ఇండోనేషియాలో మరో అగ్నిపర్వతం బద్ధలైం ది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో సెగలు కక్కుతూ లావా విరజిమ్మింది. ఈ లావాతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఇండోనేషియా లో మరో అగ్నిపర్వతం బద్ధలైంది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో సెగలు కక్కుతూ లావా విరజిమ్మింది. ఈ లావాతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఈ పొగలు అగ్నిపర్వతం పరిసరాల్లో చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలో వ్యాపించాయి. ఉత్తర మలూకూ ప్రావిన్స్‌లోని హల్మెహరా ఐలాండ్‌లో ఈ అగ్నిపర్వతం ఉన్నది. అగ్నిపర్వతం బద్ధలైన ప్రదేశం నుంచి దాదాపు 2 కిలోమీటర్ల వరకు ఈ లావా విస్తరించిందని అధికారులు తెలిపారు. అగ్నిపర్వతంపై కింద ఎర్రటి లావా, ఆపైన నల్లటి దట్టమైన పొగలు వ్యాపించి ఉన్నాయని పేర్కొన్నారు. ఇండోనేషియా లో మరో అగ్నిపర్వతం బద్ధలైంది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో అగ్నిపర్వతానికి 5.5 కిలోమీటర్ల కంటే లోపల ఉన్న నివాసితులు, పర్యాటకులు ఆ ప్రదేశాలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. అగ్నిపర్వతం నుంచి వెల్లడైన బూడిద వర్షంలా కిందకు వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ముకానికి మాస్క్, కళ్లకు అద్దాలు ధరించాలని అధికారులు సూచించారు. మౌంట్ ఇబూ ఇండోనేషియాలో అత్యంత యాక్టివ్ అగ్నిపర్వతాల్లో ఒకటని చెప్పారు. గత ఏడాది ఆ అగ్నిపర్వతం ఏకంగా 2 వేల సార్లు బద్ధలైందని అన్నారు. 2022 లెక్కల ప్రకారం హల్మెహరా దీవిలో 7 లక్షల మంది ఉంటున్నారని తెలిపారు.

# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!





అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అరెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండం మర్చిపోకండి.

రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..!




తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ప్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి.

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా..

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..







సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..





చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్త రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.


సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.

గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.





జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది



ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడు తుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్నం చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.





గుండెకు మంచిది..

ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.

# వదులైన బట్టలు వేసుకుంటే..




ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్త లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు.

వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్త టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది.



కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.




లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..





పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందంమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.





సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

ఉత్తేజిత దినపత్రిక



# కిరణ్ అబ్బవరం కే- ర్యాంప్.. ఎంత వసూలు చేయాలంటే?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు కే- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. క సినిమాతో రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అబ్బవరం.. ఒక్కసారిగా యమా క్రేజ్ సొంతం చేసుకున్నారు. క కలిసొచ్చిందనే ఉద్దేశంతో ఆ పదం ఇప్పుడు కే- ర్యాంప్ టైటిల్ లో పెట్టినట్లు ఉన్నారు.
జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తున్నారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్లపై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మూవీ త్వరలో రిలీజ్ కానుంది. దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. అందుకు తగ్గట్లే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు సంబంధించి థియేట్రికల్ బిజినెస్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్ర (6 ప్రాంతాలు)- రూ.3 కోట్లు
సీడెడ్ - రూ.1.25 కోట్లు
నైజాం - రూ.2 కోట్లు
రెస్టాఫ్ ఇండియా - రూ.45 లక్షలు
మొత్తం- రూ.6.75 లక్షలు

అయితే కే- ర్యాంప్ థియేట్రికల్ బిజినెస్ అలా జరగ్గా.. బాక్సాఫీస్ వద్ద హిట్ స్టేటస్ సాధించాలంటే సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.8 కోట్ల షేర్ వసూలు చేయాలట. అది చిన్న నంబర్ అనే చెప్పాలి. కిరణ్ అబ్బవరానికి ఇప్పుడు మంచి క్రేజ్ ఉంది. సినిమాకు కనుక పాజిటివ్ టాక్ వస్తే.. రూ.8 కోట్లు వసూలు చేసి క్లీన్ హిట్ గా నిలవనుంది.
కాగా.. మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో సూపర్ బజ్ క్రియేట్ అయింది. అనౌన్స్మెంట్ నుంచే పాజిటివ్ హైప్ ఏర్పడింది. మేకర్స్ దాన్ని మంచిగా కాపాడుకుంటూ వస్తున్నారు. వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. క్రేజీ పోస్టర్స్ ను రిలీజ్ చేస్తున్నారు.



# 'చీకట్లో' వెబ్ మూవీ

శోభితా ధూళిపాల తన నటనతో ఇప్పటికే తెలుగుతో పాటు బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'మేడ్ ఇన్ హెవెన్' లాంటి సిరీస్‌లతో ఆమె గ్లోబల్ లెవెల్లో గుర్తింపు పొందింది. ఏ ఇండస్ట్రీలో అయినా ఒక పెద్ద స్టార్ కుటుంబంతో సంబంధం ఉన్న వారిపై ఫోకస్ ఎక్కువగానే ఉంటుంది. ఇప్పుడు అదే కోవలోకి వస్తోంది శోభితా ధూళిపాల కొత్త వెబ్ మూవీ. ఆమె కెరీర్‌ను సురేష్ ప్రొడక్షన్స్ వంటి అగ్ర సంస్థ నిర్మిస్తుండటం, దానికి సంబంధించిన టైటిల్ కూడా చాలా మిస్టీరియస్‌గా ఉండటంతో ఒక కొత్త చర్చ మొదలైంది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటి ఆ టైటిల్ వెనుక ఉన్న కథేంటి అనే వివరాల్లోకి వెళితే..శోభితా ధూళిపాల తన నటనతో ఇప్పటికే తెలుగుతో పాటు బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'మేడ్ ఇన్ హెవెన్' లాంటి సిరీస్‌లతో ఆమె గ్లోబల్ లెవెల్లో గుర్తింపు పొందింది. ఇలాంటి సమయంలో, ఆమె సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఒక వెబ్ మూవీ కమిట్ అవ్వడం సో స్పెషల్. సురేష్ బాబు మామ నుంచి ఎలాంటి సపోర్ట్ అందుకుంటాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఇప్పుడు శోభిత కోసం ఓ ప్రాజెక్టును సెట్ చేయడం విశేషం. ఈ వెబ్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నది శరణ్ కొప్పిశెట్టి. ఈ దర్శకుడు గతంలో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న 'తిమ్మరుసు' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. అలాంటి ఎక్స్‌పీరియన్స్ ఉన్న దర్శకుడు, శోభితా ధూళిపాలకు ఎలాంటి కథను సిద్ధం చేశాడనేది ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ వెబ్ మూవీకి సంబంధించి టైటిల్ కూడా ఫిక్స్ అయినట్లు సమాచారం. ఆ టైటిల్ 'చీకట్లో'. టైటిల్‌లో ఉన్న మిస్టరీ థ్రిల్ చూస్తుంటే, శోభితా ధూళిపాల ఈ చిత్రంలో ఒక డిఫరెంట్ రోల్‌లో కనిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలుగుతో పాటు, ఈ సినిమాను ఏకంగా దాదాపు 18 భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ వెబ్ మూవీని అమెజాన్ ప్రైమ్ వీడియోలో డైరెక్ట్‌గా విడుదల చేయనున్నారు. ఒకేసారి ఓటీటీలో ఒక సినిమాను 18 భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేయడం అనేది ఇండియన్ ఓటీటీ చరిత్రలోనే తొలిసారి అని చెబుతున్నారు. ఇది సురేష్ ప్రొడక్షన్స్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంగా భావించవచ్చు. ఇన్ని భాషల్లో డబ్ చేయడం ద్వారా, ఈ సినిమాను గ్లోబల్ ప్రేక్షకులకు తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. శోభితా ధూళిపాల, సురేష్ ప్రొడక్షన్స్, దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి కాంబినేషన్‌లో వస్తున్న ఈ 'చీకట్లో' వెబ్ మూవీపై అంచనాలు పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమా నవంబరు నెలలో అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ వెబ్ మూవీ ప్రేక్షకుల దృష్టిని ఎంతవరకు ఆకర్షిస్తుంది, ముఖ్యంగా గ్లోబల్ ఆడియన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.

# ప్రేమంటే మూవీ నుంచి దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.




# త్రివిక్రమ్-వెంకీ కాంబో



హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్‌నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.




# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్

## 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2'ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.



# అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు

శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ములఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు, కాలేజీ డ్రామాలకు కూడా రియలిస్టిక్ టచ్ ఇచ్చిన మొదటి తెలుగు సినిమా ఇది అని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ లెజెండరీ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని గురించి తన భావాలను పంచుకున్నారు. 'అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో నాకు తెలియదు. కానీ 'శివ' సినిమా చూశాక సినిమా అంటే ఏమిటో, దాన్ని ఎలా ఆలోచించాలో అర్థమైంది.
ఆ సినిమా నా దృష్టి, నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది' అంటూ కమ్ముల పేర్కొన్నారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఆ సినిమాకు ఉన్న ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తున్నాయి. రియలిస్టిక్ సినిమాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ముల దృష్టిలో 'శివ' కేవలం ఒక సినిమా కాదు, అది ఒక పాఠశాల లాంటిదట. ఈ సినిమా ప్రభావం తన దర్శకత్వ శైలిలో కూడా కనిపిస్తుందని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,